
F
తెలుగుదివ్వెలు-1
తెలుగువాచకం
తొమ్మిదో తరగతి
( ప్రథమ భాష )
అధికార భాషగా తెలుగు
అ ఆ ఇ ఈ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు
తెలుగుదివ్వెలు 1 తొమ్మిదో తరగతి తెలుగువాచకం ప్రథమ భాష
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

తెలుగు నేలపైన తిరుగాడునప్పుడు
తెలుగుమాట నోటcబలికినపుడు
తెలుగువారి కథలు తలపోసినప్పుడు
పొంగిపోదు గర్వమునను నేను!

–వేదుల సత్యనారాయణ శాస్త్రి

వేదముల్ సంస్కృత వాదముల్ చేసిన
తెలుcగువాcడే చేయవలయు నన<ga
సంస్కృతచ్ఛందస్సు చక్కcగా సాగింప
తెలుcగులోనే సాగవలయు నన<ga
ఋతువులపద్ధతి ఋజువుగా నుండcగా
నొకతెల్గునాటనే యుండు నన<ga
నిఖిలసస్యములు పండింపcగా దగినట్టి
ధాత్రిలక్షణ మిందె తనరు నన<ga
సర్వవేదాంతములకును జన్మభూమి
తూచిమనుజుcడు తాల్చు దుస్తులకుcదగిన
దను ప్రమాణమ్ము చూపించి నట్టి నేల
తెలుcగుధాత్రికి ధాత్రిలో దీటుcగలదె!

–విశ్వనాథ సత్యనారాయణ

పరిపూర్ణ పావనాం భస్తరంగోద్వేగ
గౌతమీ గంభీర గమనమునకు
ఆలంపురీ నందనారామ విభ్రాజి
మల్గోల ఫలరాజ మధుర రుచికి
ఆంధ్రీకుమారీ సమాయుక్త పరిపూత
తుంగా వయస్సు మాధుర్యమునకు
ఖండ శర్కర, జాతి, ఖర్జూర గోక్షీర
ద్రాక్షాదియుత రామ రసమునకును
అమృత నిష్యంది వల్లకీహ్లాదమునకు
రాగిణీ దివ్య సమ్మోహ రాగమునకు
తేనెటీగల నవకంపు సోనలకును
సాటియగును మా తెనుగు భాషామతల్లి

–సురవరం ప్రతాపరెడ్డి

## ఎందరో మహానుభావులు.. వారిలో కొందరు

| వ.సం. | యుగం పేరు | కాలం | కవులు / రచయితలు | ప్రక్రియ భేదాలు |
|---|---|---|---|---|
| 1. | ప్రాఙ్నన్నయ యుగం | క్రీ.శ. 10వ శతాబ్దంవరకు | శ్రీపతి పండితుడు (కీ.శ.898), అయ్యనభట్టు (క్రీ.శ. 973–990), చేతనభట్టు (క్రీ.శ. 1022), పద్మకవి, సర్వదేవుడు మొదలగువారు. | శాసనకవిత, పదగేయ రూపకమైన దేశీకవిత, మార్గపద్ధతికి చెందిన కావ్యకవిత మొదలగునవి. |
| 2. | పురాణయుగం, లేదా భాషాంతరీకరణయుగం, లేదా కవిత్రయయుగం | క్రీ.శ. 1000నుండి 1350 వరకు | నన్నయ్యభట్టు; నారాయణభట్టు; పావులూరిమల్లన; మల్లియరేచన; వేములవాడ భీమకవి; అధర్వణాచార్యుడు; నన్నెచోడుడు; పాల్కురికి సోమన; మల్లికార్జున పండితుడు; శివలెంకమంచన పండితుడు; యథావాక్కుల అన్నమయ్య; గోనబుద్ధారెడ్డి; తిక్కన; కేతన; మారన; మంచన; సింహగిరి కృష్ణమాచార్యుడు; ఎఱ్ఱన; నాచన సోమన;హుళక్కిభాస్కరుడు; రావిపాటి త్రిపురాంతకుడు మొదలగువారు. | అనువాదం ఇతిహాసం, ద్విపద, వచనాలు, కథా కావ్యం, పురాణం, శతకం, ఉదాహరణం క్షేత్రమాహాత్మ్యం మొదలగునవి. |
| 3. | కావ్యయుగం | క్రీ.శ.1351–1500 | శ్రీనాథుడు, బమ్మెర పోతనామాత్యులు; బాలసరస్వతి; పేరంరాజు జక్కన; అనంతామాత్యుడు; గౌరన; మడికి సింగన; దగ్గుపల్లి దుగ్గన, దూబగుంటనారాయణ; పిల్లలమర్రి పినవీరభద్రుడు; నందిమల్లయ; ఘంటసింగన; కొరవి గోపరాజు; తాళ్ళపాక అన్నమాచార్యులు; తాళ్ళపాక తిమ్మక్క;తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు విన్నకోట పెద్దన; ప్రౌఢకవి మల్లన; వెన్నెలకంటి సూరన మొదలగువారు. | కావ్యం,పురాణం పదకవిత్వం, శతకం, ద్విపద, కథాకావ్యం, దండకం, వచనాలు ఉదాహరణం మొదలగునవి. |
| 4. | ప్రబంధయుగం | 1501–1600 | అల్లసానిపెద్దన, నందితిమ్మన; మాదయ్యగారి మల్లన; ధూర్జటి; అయ్యలరాజు రామభద్రుడు; తెనాలిరామకృష్ణుడు; రామరాజభూషణుడు; పింగళిసూరన; శ్రీకృష్ణదేవరాయలు; కందుకూరిరుద్రకవి; చింతలపూడి ఎల్లన (రాధామాధవకవి) సంకుసాలనృసింహకవి; ఆతుకూరి మొల్ల; అద్దంకి గంగాధరుడు; పొన్నికంటి తెలగన; చదలవాడమల్లన; సారంగు తమ్మయ్య; మరింగంటి సింగరాచార్యులు; చరిగొండ ధర్మన్న; తరిగొప్పుల మల్లన; కాసె సర్వప్ప; కుమార ధూర్జటి; హరిబట్టు మొదలగువారు. రఘునాథ నాయకుడు; చేమకూర వేంకటకవి; రంగాజమ్మ; ముద్దుపళని; | ప్రబంధం, శతకం, నాటకం, ద్విపద, వచనం,యక్షగానం, చారిత్రకకావ్యం మొదలగునవి. |
| 5. | దక్షిణాంధ్రయుగం, ఆధునిక పూర్వయుగం | 1601–1875 | బాలపాపాంబ; సురభిమాధవరాయలు; కృష్ణాధ్వరి; కంకంటి పాపరాజు; పుష్పగిరితిమ్మన; కూచిమంచి తిమ్మకవి; కనపర్తి అబ్బయామాత్యుడు; దిట్టకవి నారాయణకవి ; ఏనుగు లక్ష్మణకవి; త్యాగయ్య; ఎలకూచి బాలసర్వతి; అడిదంసూరకవి; గోపీనాథ వేంకటకవి; ఏనుగుల వీరసామయ్య; తిరుపతి వేంకటకవులు; వేమన; బద్దెన, కాసులపురుషోత్తమకవి; పెదసోమభూపాలుడు; తిరుమల కృష్ణమాచార్యులు; కాణాదము పెద్దన; రాజమన్నారు కవి; పాపాశాస్త్రి; వేమన; ధర్మపురి శేషప్ప; కవి చౌడప్ప, మానవల్లి రామకృష్ణకవి మొదలగువారు. | ప్రబంధం, యక్షగానం, చిత్రకవిత్వం నాటకం, ద్విపద, వచనం, శతకం, యాత్రాచరిత్ర, అనువాదం మొదలగునవి. |
| 6. | ఆధునికయుగం | 1875 నుండి.... | ఎందరో ఎందరెందరో భాషాసేవకులు చరితార్థులు, మహనీయులు, మార్గదర్శకులు. | కావ్యం; నాటకం; కథ, వచన, భావ, అభ్యుదయ, గేయ, విప్లవ, దిగంబర, స్త్రీ, మైనారిటీ కవిత్వాలు; కథానిక; నవల; కథాగేయాలు, పాటలు మొ॥ |

© SCERT not to be republished